DD9 వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం 27-02-2026

అభివృద్ధిపనుల్లో సర్పంచులదే

# కీలక పాత్ర..!!



- కొత్తగా ఎన్నికయిన సర్పంచు లకు దిశనిర్దేశ...
- అధికారులతో సమన్వయం చేసుకుని అభివృద్ధికి బాటలు
- తొందరపాటు పనిచేస్తే 5 ఏండ్లు గడ్డుకాలమె...

12




హైడ్రా కమిషనర్ రంగనాథ్ సార్

# మీరైనా పట్టించుకోండి

- చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్య ధోరణిలో
- ఫిరంగి నాలను పరిరక్షించాలని విజ్ఞప్తి చేస్తున్న గ్రామస్తులు

9




# రెడ్డి... వస్తే... కథ.. మొదలైనట్టే...!

ఇసుక దందాలో ఆయనది అందెవేసిన చేయి.. అది సాండ్ బజార్ ఐనా, స్టాక్ యార్డ్ అయినా ఆయనకు ఆయనే సాటి. ఇసుక వ్యాపార సామ్రాజ్యానికి తాను చక్రవర్తి. ఇసుక వ్యవహారాలు చూసే శాఖలో తాను చెప్పేదే జీవో.. చేసేదే రూల్, నేనే రాజు నేనే మంత్రి అన్నట్టుగా వ్యవహరిస్తూ ఇసుక దందాను ఆయన కనుసన్నల్లోనే నడిపించుకుంటాడు అనడంలో సందేహమే అక్కెర లేదు.


సారు .. వస్తే.... కథ మొదలైనట్టే..!

భూపాలపల్లి జిల్లా లోని గోదావరి నది లో ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే రీచుల్లో ని ఇసుకకు పట్టణాల్లో డిమాండ్ ఎక్కువ.

- ఆగని అక్రమ వసూళ్లు
- రెచ్చి పోతున్న స్టాక్ యార్డ్ గుత్తేదార్
- పెద్దసార్ల ఆదేశాలూ బేఖాతరే
- నిస్సహాయ స్థితిలో చిన్న సార్లు

2

## లోడింగ్ ఛార్జ్ @1.7కె



భూపాలపల్లి ఫిబ్రవరి 26 (డిడి 9 వార్త)

పాఠశాల గడప వద్దే

# మద్యం గూడు!

- చదువుల నీడలో 'బెల్ట్' బీభత్సం
- చిన్నారుల భవిష్యత్తుతో మద్యం చెలగాటం
- అశ్వాపురంలో ఎక్సైజ్ నిర్లక్ష్యం బహిర్గతం
- హెచ్చరికలు వృథా... బెల్ట్ షాపుల దందా జోరు.
- రాజకీయ అండతో అక్రమ మద్యం విక్రయాలు?

2



విద్యాబుద్ధులు నేర్పాల్సిన పాఠశాల ప్రాంగణం పక్కనే మద్యం విక్రయాలు జోరుగా సాగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. అశ్వాపురం మండల పరిధిలోని గొందిగూడెం గ్రామంలో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పెరిగిపోతున్నాయి.

కొడిశల్లో ఘనంగా బాలకుమారస్వామి

# జాతర..!!



11

- కొడిశాలలో మూడురోజుల పాటు క్రీడోత్సవాలు...
- ఆటలేకాకుండా బందుత్వాలు కూడకలుపుకోవాలి..
- ములుగు జిల్లాస్థాయి వాలీ బాల్ క్రీడోత్సవాలు...



# రెడ్డి... వస్తే... కథ.. మొదలైనట్టే...!

- ఆగని అక్రమ వసూళ్లు
- రెచ్చి పోతున్న స్టాక్ యార్డ్ గుత్తేదార్
- పెద్దసార్ల ఆదేశాలూ బేఖాతరే
- నిస్సహాయ స్థితిలో చిన్న సార్లు

## లోడింగ్ ఛార్జ్ @1.7కె

**భూపాలపల్లి ఫిబ్రవరి 26 (డిడి 9 వార్త)**

ఇంకేముంది గోదావరి తీరంలో రీచుల స్టాక్ యార్డు లను టెండర్లలో దక్కించుకున్న సదరు సారుగారు తన వ్యాపార చతురతకు తెర లేపాడు. మొదట్లో అదనపు బకెట్ల ద్వారా అక్రమంగా సొమ్ముచేసుకోగా, రాష్ట్ర స్థాయిలోని ఉన్నత అధికారులు అదనానికి అడ్డుకట్ట వేయడంతో రూటు మార్చిన కేటుగాడు లోడింగ్ ఛార్జ్, ఆపరేటర్ ఖర్చు లంటూ ఒక్కో బండికి సుమారుగా పదిహేను వందల నుంచి పదిహేడు వందల వరకు వసూళ్లు చేస్తున్నాడు. స్టాక్ యార్డుల్లోనే తన బలగాలను ఉంచి బాజాప్తగా దండుకుంటున్నారనడానికి ఇటీవల సదరు కాంట్రాక్టర్ ఏజెంట్ బరితెగించి చేయించుకున్న డిజిటల్ లావాదేవీనే నిదర్శనంగా నిలుస్తోంది. ఈస్థాయిలో సదరు స్టాక్ యార్డ్ కాంట్రాక్టర్ రెచ్చి పోయి వసూళ్లు చేస్తుంటే క్షేత్ర స్థాయిలోని అధికారులు నిస్సహాయంగా చూస్తూ ఉండడం తప్పితే ఏమి చేయలేని పరిస్థితి, కారణం రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారుల మౌనమే కావచ్చు. ఒకవైపు ఆ శాఖ మంత్రి ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేస్తు, అవినీతి, అక్రమాలు లేని పారదర్శక ఇసుక అమ్మకాలు చేపట్టెందుకు చర్యలు తీసుకుంటుంటే, ఉన్నతాధికారుల మౌనాన్ని అవకాశంగా చేసుకుంటున్న సదరు స్టాక్ యార్డ్ కాంట్రాక్టర్ తన దందాను మూడు బక్కెట్లు, ఆరు లారీలుగా కానిచేస్తున్నాడు. ఇప్పటికైనా ఆశాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు మౌనం వీడి అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట వేస్తూ, అవినీతి, అక్రమాలకు ఆస్కారం లేకుండా చూడాలని వాహనాల యజమానులు వేడుకుంటున్నారు.

# పాఠశాల గడప వద్దే మద్యం గూడు!

**శ్వాపురం, ఫిబ్రవరి 25 డిడి9 వార్త**

పేరుకే కిరాణా షాప్ లోపల మొత్తం బెల్ట్ షాపు నిర్వహణ చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతర్ చేస్తూ పాఠశాలకు కూతవేటు దూరంలోనే అక్రమంగా మద్యం విక్రయాలు కొన సాగుతున్నాయి.పాఠశాల సమయం లోనే మద్యం కొనుగోళ్లు, వినియోగం జరుగుతుండటం మరింత ఆందోళ ఒనకరం. పాఠశాల పరిసరాల్లో మద్యం బాటిళ్లు, ప్లాస్టిక్ గ్లాసులు ఎక్కడికక్కడ కనిపిస్తున్నాయి. మద్యం సేవించిన వారి అసభ్య ప్రవర్తన చిన్నారుల మనసులపై చెడు ముద్ర వేస్తోంది.తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “చదువు కోవాల్సిన వయసులో పిల్లలు చెడు అలవాట్లకు గురయ్యే ప్రమాదం ఉంది” అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయులు పలు మార్లు బెల్ట్ షాపు నిర్వాహకులను హెచ్చరించినా ఫలితం కనిపించలేదు. వారి మాటలను నిర్వాహకులు పట్టించుకోవడం లేదని సమాచారం. స్థానిక రాజకీయ అండదండలతోనే ఈ దందా సాగు తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల కళ్ల ముందే అక్రమ విక్రయాలు సాగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకో వడంలో విఫలమవుతున్నారన్న ఆగ్రహం వ్యక్తమవుతోంది. నియం త్రణలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపి స్తోందని ప్రజలు అంటున్నారు. “నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నారు” అంటూ గ్రామస్తులు మండిపడు తున్నారు. ప్రతి రోజూ కొత్తగా బెల్ట్ షాపులు వెలుస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. పాఠశాల గడప దాటక ముందే మద్యం దుకాణాలు కనిపిం చడం బాధాకరమని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. చిన్నారుల భవిష్యత్తు పణంగా పెట్టి అక్రమ వ్యాపారం సాగుతోందని విమర్శలు



వెల్లువెత్తుతున్నాయి.

గ్రామ పెద్దలు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పాఠశాల సమీపంలోని బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలని కోరుతున్నారు. ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు. విద్యార్థుల భద్రత, భవిష్యత్తు దృష్ట్యా కఠిన నిర్ణయాలు అవసరమని అభిప్రాయం వ్యక్తమవుతోంది. పాఠశాల పరిసరాలను మద్యం రహితంగా ప్రకటించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాలపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరుతున్నారు.బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. చిన్నారుల చదువుల మధ్య మద్యం ‘జోరు’ కొనసాగుతుందా? లేదా అధికారులు మేల్కొని చర్యలు తీసుకుంటారా? అశ్వాపురంలో ఇప్పుడు ఇదే చర్చనీయాంశంగా మారింది.

# మహిళ సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది

- మహిళలకు అన్ని రంగాలలో హక్కులు
- పథకాలను అమలులోకి తీసుకు వస్తున్నాం.
- కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ చేస్తున్నాం.
- 60 సంవత్సరాలు దాటిన వయోవృద్ధుల సంఘాల ఏర్పాటు.
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
మహిళ సాధికారతకు ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, మహిళలకు అన్ని రంగాలలో అభివృద్ధి లోకి తీసుకు రావడానికి ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నామని, కోటి మంది మహిళలకు కోటి చీరలను పంపిణీ చేస్తున్నామని , ఉపయోగ వృద్ధులకు భరోసా కల్పించడం కోసం 60 సంవత్సరాలు నిండిన వయోవృద్ధులకు ప్రత్యేక మహిళా సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.

గురువారం గోవిందరావుపేట మండలం పసర గ్రామంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 10 లక్షల రూపాయల నిధులతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా గ్రామ సంఘాల భవనాలకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాల ఉన్నతి తెలంగాణ ప్రగతి అనే లక్ష్యంతో మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నామని ఈ పథకం ద్వారా అనేకమంది మహిళలు వివిధ వ్యాపార రంగాలలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాలలో ఉండే మహిళా సంఘాలు సమావేశాలకు నిర్వహించుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో వారికి శాశ్వత భవనాలు నిర్మించాలని దానిలో భాగంగానే జిల్లాకు దాదాపు 30 పైగా శాశ్వత భవనాలు మంజూరు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. మేడారం శ్రీ సమ్మక్క సారమ్మ మహా జాతరలో మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని , వీటి ద్వారా వారికి రెట్టింపు ఆదాయం లభించిందని , మహిళలు స్వశక్తితో ఎదగడానికి వారికి సకాలంలో వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి ఆర్థిక అభివృద్ధికి పాటుపడడం జరుగుతుందని పేర్కొన్నారు. 60 సంవత్సరాలు నిండిన మహిళలకు కూడా ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేయడమే కాకుండా సంఘంలోని సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు ఆర్థిక బీమా కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఇతర అధికారులు ,తదితరులు , మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# స్కావెంజర్ల వేతనాలు,, వంట కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఉన్నత విద్యా పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వంట కార్మికులు, మరియు అదే పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్ల సమస్యలపై ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యధర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ స్కావెంజర్లకు మూడు నెలల వేతనాలు అందడం లేదని కార్మికులు తెలియడం జరిగింది. ప్రధానోపాధ్యులు పరిశీలించి వెంటనే వేతనాలు అందించవలసిందిగా కోరారు. అలాగే అదే



పాఠశాలలో మధ్యాహ్నబోజన కార్మికులగా పనిచేస్తున్న వారికి సంవత్సర కాలపు అల్పాహారం బిల్లులు వెంటనే విడుదల చేయాలని అలాగే వంటకు సంబంధించిన బిల్లులు మరియు వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు కార్మికులు అప్పుల బాధలతో బాధపడుతున్న సందర్భంలో అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది అన్నారు దానితోపాటు మార్కెట్లో ఉన్న ధరలకు ప్రభుత్వం ఇస్తున్న ధరలకు ఏమాత్రం సరిపోవటం లేదని కోడిగుడ్ల తో సహా సరుకులు మొత్తం ప్రభుత్వమే సరిపఫరా చేయాలని డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో పాల్గొన్నవారు ఏఐటీయూసీ మండ అధ్యక్షులు చాంద్ పాష, ఉపాధ్యక్షులు వెల్దండి కొమురయ్య ఏఐటీయూసీ మండల కార్యదర్శి పోరెడ్డి ప్రమీల మరియు కార్మికులు పాల్గొన్నారు.

# 49వ డివిజన్ కార్పొరేటర్ సాగి సంతోష్ కుమార్‌కు ఘన సన్మానం

- పద్మావతి కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతాం
- మేయర్, ఎమ్మెల్యే సహకారంతో వేగవంతమైన అభివృద్ధి లక్ష్యం

**డిడి9 వార్త / రామగుండం, ఫిబ్రవరి 26:**
49వ డివిజన్‌కు నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ సాగి సంతోష్ కుమార్ కు పద్మావతి కాలనీ వాసులు ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..., తన ఎన్నికల విజయం వెనుక ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరి కృషి అమూల్యమని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో పద్మావతి కాలనీ ప్రజలు ఏకతాటిపై నిలబడి తనను ఆశీర్వదించారని తెలిపారు. ఈ గెలుపును అందించిన కాలనీ కుటుంబ సభ్యులందరికీ తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన తొలి బాధ్యత అని స్పష్టం చేశారు.


పద్మావతి కాలనీలోని సమస్యలపై తనకు పూర్తిస్థాయి అవగాహన ఉందని తెలిపారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్లు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. నగర మేయర్, స్థానిక ఎమ్మెల్యే సహకారంతో రాబోయే మూడు నెలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. "నాది కూడా పద్మావతి కాలనీయే. ఈ కాలనీతో నాకు ప్రత్యేకమైన భావోద్వేగ అనుబంధం ఉంది. మీ కష్టసుఖాల్లో ఎప్పుడూ మీతోనే ఉంటాను. ప్రజల సమస్యలను నా సమస్యలుగా భావించి పరిష్కారానికి కృషి చేస్తాను" అని కార్పొరేటర్ తెలిపారు. ప్రజలకు 24x7 అందుబాటులో ఉండి సేవలందించడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా పారదర్శక పాలనతో పద్మావతి కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని కార్పొరేటర్ సాగి సంతోష్ కుమార్ తెలిపారు.





# ఇండిపెండెంట్ జర్నలిస్ట్ ఖైరుద్దిన్

- ప్రజాపక్ష సోషల్ మీడియాతో సమస్యల పరిష్కారం
- లోక్ సత్తా నాయకుడిగా పదేళ్లుగా ప్రజాసేవ
- 20 ఏళ్లుగా ప్రజా సమస్యలపై పోరాటం
- డిగ్నిటీ ఆఫ్ లేబర్ కు ఐకాన్ గా నిలుస్తున్న ఖైరుద్దీన్



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
మహమ్మద్ ఖైరుద్దిన్ ప్రజాపక్ష దృక్పథంతో పనిచేస్తున్న ఒక ఇండిపెండెంట్ సోషల్ మీడియా జర్నలిస్ట్ గా వెలుగొందుతున్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అవినీతి, ప్రజలకు సంబంధించిన సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ ప్రజల వాణిగా నిలుస్తున్నారు.

సోషల్ మీడియా వేదికలను సమర్థవంతంగా వినియోగిస్తూ గ్రామీణ సమస్యల నుండి రాష్ట్రస్థాయి అంశాల వరకు స్పందిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. నిజాయితీ, నిబద్ధత, సామాజిక బాధ్యత అనే విలువలను పాటిస్తూ స్వతంత్ర పాత్రికేయునిగా సేవలందిస్తున్నారు.

ప్రజల హక్కుల కోసం ప్రశ్నించడం, అధికారులను జవాబుదారీగా నిలపడం, సామాజిక మార్పు కోసం కృషి చేయడం మహమ్మద్ ఖైరుద్దిన్ లక్ష్యంగా నిలుస్తున్నారు.

# మేయర్ మహంకాళి స్వామికి 49వ డివిజన్ వాసుల ఘన సన్మానం

- మేయర్ ఛాంబర్‌లో ఆత్మీయ అభినందనలు
- ప్రజల నమ్మకంతో అభివృద్ధి పథంలో ముందుకు
- మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్న మేయర్

**డిడి9 వార్త/రామగుండం, ఫిబ్రవరి 26:**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన మహంకాళి స్వామికు 49వ డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీ వాసులు ఘనంగా సన్మానం నిర్వహించారు. మేయర్ ఛాంబర్‌లో జరిగిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. కాలనీ ప్రతినిధులు మేయర్‌కు పూలమాలలు వేసి, శాలువా కప్పి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.





ఈ సన్మాన కార్యక్రమంలో డాక్టర్ నాగండ్ల రవికుమార్, దబ్బెట సదానందం, దబ్బెట శేఖర్, కొవ్వూరి వెంకట్రాజం, ఉంజిల్ వేణు మాధవ్, దాసరి రఘు, శేనం కిరణ్ కుమార్, అంబటి సతీష్ కుమార్ తదితర కాలనీ ప్రముఖులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ...

ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

పద్మావతి కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు, తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కాలనీ వాసులు కోరారు. కాలనీ అభివృద్ధిలో ఎలాంటి లోటు ఉండదని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని మేయర్ స్పష్టం చేశారు.



# రామప్పకు వెండి శివలింగం బహుకరణ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా కు ఘనపూర్ వాస్తవ్యులు శ్రీ తంగళ్ళపల్లి చక్రధరచారి, చంద్రిక దంపతులు (లలిత జ్యూవెలర్స్ ), ఈ రోజు అనగా తేది 26 022026 గురువారం రోజున వారి యొక్క పెండ్లి రోజు సందర్భంగా శ్రీ స్వామి వారికీ 371గ్రాముల వెండి శివలింగం బహుకరించడం జరిగినది. వీరికి ప్రత్యేక పూజలు చేసి శ్రీ స్వామి వారి శేషవస్త్రాలు, ప్రసాదం సమర్పించడమైనది.



# పాఠశాలను సందర్శించిన కాంప్లెక్స్ హెడ్మాస్టర్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మండలంలోని లక్ష్మీదేవి పేట ప్రాథమిక పాఠశాలలను కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బండి సురేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి ప్రధానోపాధ్యాయులను వివరాల అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్వహణ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేసి పలు సలహాలు సూచనలు అందజేశారు.



# విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

**కాటారం ఫిబ్రవరి 26 ( డిడి 9 వార్త )**

విద్యార్థులు చదువు తో పాట ఆటల్లో కూడా రాణించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు అన్నారు. గురువారం నాడు ఆయన కాటారం మండల కేంద్రం లోని వివేకానంద పాఠశాల వార్షికోత్సవ ఉత్సవాల్లో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా విద్యార్థులు గౌరవ వందనంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితంలో అత్యంత ముఖ్యమైన దశ అని, క్రమశిక్షణతో పాటు క్రీడాస్ఫూర్తి కూడా వ్యక్తిత్వ వికాసానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. స్పోర్ట్స్ మీట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు భవిష్యత్తు చదువుల్లో విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమల సందీప్, ప్రభాకర్ రెడ్డి, సమ్మిరెడ్డి లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ ఏరియాలో దోపిడికి గురవుతున్న ఏజెన్సీ సంపద

- **చట్టాల అమల్లో అధికారులు నిర్లక్ష్యం నశించాలి**
- **ఆదివాసీలు ఏజెన్సీ సంపదను కాపాడుకోవాలని**
- **మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య,**



**మంగపేట ఫిబ్రవరి 26డీడీ 9 వార్త**

ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న భూమి నీరు అడవి మరియు అందులోని ఖనిజ సంపద దోపిడికి గురైతుందని మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య మాట్లాడుతూ ఆవేదన వ్యక్తంచారు గురువారం నాడు మంగపేట మండలం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలు అమలుకి నోచుకోక హక్కులు దక్కటం లేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఏటూరు నాగారం డివిజన్ పరిధిలో తాడ్వాయి, మంగపేట, కన్నాయిగూడెం, మండలాలలో అమాయక ఆదివాసులను మభ్యపెట్టి తక్కువ రేట్లకే నాన్ ట్రైబల్స్ భూములు కౌలు తీసుకొని జామయిల్, పామాయిల్, సాగు చేస్తున్నారని అన్నారు. ఆదివాసీలు భూములని నాన్ ట్రైబల్స్ కి కౌలు ఇవ్వదని ఆయన కోరారు. ములుగు నియోజకవర్గంలో గిరిజన సొసైటీలకు డీఎల్సీలు ఇవ్వకుండా, గిరిజనేతరుల అక్రమ పట్టా ఇసుక క్వారీలకు పర్మిషన్లు ఇస్తూ గ్రావెల్ మట్టి, ఇసుక మైనింగ్లు ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నడుస్తున్నాయి వీటిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకుండా ముడుపులుకు అలవాటు పడి ఏజెన్సీ ఖనిజ సంపదను మైనింగ్ మాఫియా కు దోచి పెడుతున్నారుఅని ఆయన మండిపడ్డారు ఇసుక క్వారీలో జరుగుతున్న అక్రమాలపై ప్రతిరోజు కథనాలు వెలవబడుతున్న అధికారులు నిర్లయం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సబబు కాదని ఆయన అన్నారు. ఏజెన్సీలో ప్రజలు మేల్కొని చట్టాలు అమలు కోసం ఉద్యమాలు చేయకపోతే హక్కులు దక్కవని, ఏజెన్సీ సంపద దోపిడీకి గురవుతుందని ఆయన తెలియజేశారు. షెడ్యూల్ ప్రాంతంలో ఈ ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ఇదే ధోరణిలో వెళ్తే ఐటీడీఏ కలెక్టరేట్ ముట్టడి చేస్తామని తెలుపుతూ ఈ కార్యక్రమంలో మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ జిల్లా నాయకులు తోలేం నరసింహారావు, గొప్ప చంద్రకాంత్, అనేబోయిన సమ్మయ్య,తోలేం సుధాకర్, మన్య సీమ మహిళ జిల్లా నాయకులు ఇరుప అరుణ, తోలేం సౌమ్య, మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండలం అధ్యక్షుడు తాటి నాగరాజు, జబ్బ నరేష్, జోగ బాబు, ముక్తి రవి, తదితరులు పాల్గొన్నారు

# సింగరేణిలో సీఎంపీఎఫ్ 'ప్రయాస్–6'

- **పెన్షన్ దావాల క్లియర్‌కు ప్రత్యేక చర్యలు**
- **జీరో పెండెన్సీ లక్ష్యంగా సమావేశం**
- **100 రివైజ్డ్ పీపీఓ ఆర్డర్లు జీఎంకు అందజేత**
- **మధ్యవర్తుల అవసరం లేకుండా సీఎంపీఎఫ్ సేవలు – ఉద్యోగులకు స్పష్టమైన మార్గదర్శనం**




**డిడి9 వార్త/రామగుండం, ఫిబ్రవరి 26:**

అర్జీ-1 జీఎం కార్యాలయ సమావేశ హాల్లో సింగరేణి సంస్థలో సిఎంపీఎఫ్ ఆధ్వర్యంలో 6వ "ప్రయాస్" ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగుల భవిష్య నిధి, పెన్షన్ దావాలను తక్షణమే పరిష్కరించి "జీరో పెండెన్సీ" సాధించడం ప్రధాన లక్ష్యంగా ఈ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి సిఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్-1 (రామగుండం) హరి పచౌరి, సిఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్-2 (రామగుండం) కె. గోవర్ధన్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 100రివైజ్డ్ పి.పి.ఓ ఆర్డర్లను జీఎం అర్జీ-1 లలిత్ కుమార్ కు అందజేశారు.

జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ... అర్జీ-1 ఏరియా ఉద్యోగులకు సంబంధించిన సిఎంపీఎఫ్ నంబర్ అలాట్‌మెంట్, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల క్లెయిమ్‌లు వేగవంతంగా పూర్తిచేయాలని కోరారు.

సిఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్-1 హరి పచౌరి మాట్లాడుతూ..., సింగరేణి ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ సీఎంపీఎఫ్ కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. మధ్యదళారుల ప్రమేయం లేకుండా సీఎంపీఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చని స్పష్టం చేశారు. ఏవైనా పెండింగ్ కేసులు ఉంటే గనుల సంక్షేమాధికారులను సంప్రదించాలని సూచించారు. మార్చి నెలాఖరులోగా పెన్షన్ పొందుతున్నవారు జీవన్ ప్రమాణ్ పూర్తి చేయాలని తెలిపారు.

ఈ నెలాఖరులో పదవీ విరమణ పొందనున్న హరి పచౌరిని జీఎం లలిత్ కుమార్ మరియు పర్సనల్ అధికారులు శాలువాలతో సన్మానించి, జ్ఞాపిక అందజేసి వారి శేష జీవితం సుఖశాంతులతో కొనసాగాలని ఆకాంక్షించారు.

ఈ సమావేశంలో ఎస్.ఓ టు జీఎం చంద్రశేఖర్, డీజీఎం ఫైనాన్స్ ధనలక్ష్మీభాయ్, పర్సనల్ అధికారులు వేణు, శ్రావణ్ కుమార్, హన్మంతరావు, ఫిరోజ్ ఖాన్, గనుల సంక్షేమ అధికారులు గణేష్, నిహాల్ సాయి, నాగరాజు, అకౌంట్స్ ఆఫీసర్ రజిని, సీఎంపీఎఫ్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ మహంకాళి స్వామికి తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఘన సన్మానం

- **పవర్ మెన్ డైరీ, హ్యాండ్‌బుక్ అందజేసి శుభాకాంక్షలు తెలిపిన సంఘం నాయకులు**



**డిడి9 వార్త/రామగుండం, ఫిబ్రవరి 26:**

తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా ఎన్నికైన మహంకాళి స్వామిని ఘనంగా సన్మానించారు.

పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కొవ్వూరి వెంకట్ రాజం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మేయర్‌కు పవర్ మెన్ డైరీ మరియు హ్యాండ్‌బుక్‌ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మేయర్‌గా ఎన్నికైన సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ అధ్యక్షులు పూర్ణచందర్, డివిజన్ సెక్రటరీ పెరటి రఘుపతి రెడ్డి, డివిజన్ అడిషనల్ సెక్రటరీ మహంకాళి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు, డివిజన్ కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ .. ప్రజా సమస్యల పరిష్కారంలో కృషి చేస్తానని, విద్యుత్ ఉద్యోగుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు.

# ఏటిడబ్ల్యూ నిర్లక్ష్యం గిరిజన విద్యార్థులకు అందనీ విద్య

- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏటూర్ నాగారం డివిజన్ పరిధిలో వివిధ మండలాలు సర్వే చేయడం జరిగింది. ఈ సర్వేలో అనేకమైన సమస్యలు వచ్చాయని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్ మాట్లాడుతూ వెంకటాపురం మండలంలోని వివిధ ఆదివాసి గిరిజన పాఠశాలలో పూర్తి స్థాయిలో మరమ్మత్తులు లేక బిల్డింగు పెచ్చులు, పేచ్చులు ఉండటం వలన విద్యార్థుల మీద గతంలో పలు మార్లు పడిన గాని ఈ విషయం విద్యార్థుల తల్లిదండ్రులు ఎటిడబ్ల్యూ దృష్టికి తీసుకెళ్లిన గాని ఇప్పటి వరకు . ఇప్పటివరకు ఆదివాసి విద్యార్థులను పట్టించుకోవడం లేదని వారన్నారు అటువంటి ఏటిడబ్ల్యు గారిని విచారణ జరిపి విధుల నుంచి తొలగించాలని వారి డిమాండ్ చేశారు విద్యార్థుల సమస్యలు గిరిజన విద్యార్థుల బిల్డింగ్ పాఠశాలలో ఎక్కడైతే శిధిల వ్యవస్థలోకి చేరి ఉన్నాయో ఆ యొక్క పాఠశాలను లేకపోతే గిరిజన విద్యార్థులను సమీకరణ చేసుకొని భవిష్యత్తులో ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# గోదావరిఖనిలో జాతీయస్థాయి నృత్య పోటీలు

- ఉగాది పురస్కారాలు – నల్ల వజ్రం అవార్డ్స్
- మార్చి 28, 29 తేదీల్లో తారా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో వేడుకలు




**డిడి9 వార్త/రామగుండం, ఫిబ్రవరి 26:**
గోదావరిఖని, మార్చి —— తారా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మార్చి 28, 29 తేదీల్లో గోదావరిఖనిలో రెండు రోజుల పాటు జాతీయస్థాయి నృత్య పోటీలు, ఉగాది పురస్కారాలు, నల్ల వజ్రం అవార్డ్స్ ఫంక్షన్‌ను ఘనంగా నిర్వహించనున్నట్లు అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు సంకె రాజేష్, ఇప్టా జాతీయ సమితి నాయకులు కే. స్వామి తెలిపారు.గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, తారా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తరాఖండ్, తమిళనాడు, అండమాన్-నికోబార్, అమెరికా, మలేషియా, సింగపూర్, స్విట్జర్లాండ్, తైవాన్ తదితర దేశాల్లో కూడా కళోత్సవాలు నిర్వహించి, వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన వారిని సత్కరించినట్లు తెలిపారు. గోదావరిఖని కేంద్రంగా 2021లో పీవీ నరసింహారావు శతజయంతి ఉత్సవాలు, ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాలు నిర్వహించామని, 2024లో సింగరేణి ఉద్యోగులు మరియు వారి కుటుంబాల పిల్లలు సహా సుమారు 125 మందికి నల్ల వజ్రం జాతీయ పురస్కారాలు అందజేశామని పేర్కొన్నారు. ఈ ఏడాది ఉగాది సందర్భంగా మార్చి 28, 29 తేదీల్లో ఆర్కే గార్డెన్స్‌లో ఉగాది ఉత్సవాలు, జాతీయస్థాయి జానపద, శాస్త్రీయ బృంద నృత్యాల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజేతలకు నగదు బహుమతులు, జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు వెల్లడించారు. అలాగే విద్య, వైద్యం, పాత్రికేయం, న్యాయవాదం, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, అధికారులు తదితర రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని గుర్తించి ఉగాది పురస్కారాలు, నల్ల వజ్రం అవార్డులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, సినీ, టీవీ రంగ ప్రముఖులను అతిథులుగా ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. నృత్య పోటీల్లో పాల్గొనదలచిన కళాకారులు మార్చి 10లోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 6281252369 నంబర్‌లో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు. ఈ మీడియా సమావేశంలో నిర్వహణ కమిటీ సభ్యులు దామెర శంకర్, మేజిక్ రాజా, దయా నర్సింగ్, కనకం రమణయ్య, పి. చంద్రపాల్ పాల్గొన్నారు.



# రాష్ట్ర మంత్రి తుమ్మలకు దమ్మపేట నాయకుల సంఘీభావం

- ఆలపాటి ప్రసాద్ గారి ఇంట్లో విలేకరుల సమావేశం.

**అశ్వరావుపేట:ఫిబ్రవరి 26 (డిడి 9 వార్త)**
దమ్మపేట మండలం అల్లిగూడెం గ్రామంలో ఆలపాటి ప్రసాద్ వ్యవసాయ క్షేత్రం లో జరిగిన సమావేశంలో పాల్గొన్న రైతు నాయకులు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర గారిపై కొన్ని యూట్యూబ్ ఛానల్స్ చేసిన దుష్ప్రచారాన్ని తెలంగాణ రాష్ట్ర పామాయిల్ రైతు సంఘం సంక్షేమ అధ్యక్షుడు ఆలపాటి ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. ఈరోజు ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పామాయిల్ మొక్కలపై మంత్రి తుమ్మలపై ఆరోపణ చేసిన దుష్ప్రచారాన్ని ఖండిస్తూ గత 15 సంవత్సరాలగా ఏమి జరిగిందో వివరించారు. ఈరోజు తన శాఖ పరంగా మంత్రి తుమ్మల గుర్తింపు తెచ్చుకుంటూ పామాయిల్ సాగు విస్తీర్ణం పై దృష్టి పెడుతూ ఉన్న మంత్రి పై అవాకులు చవాకలు పేలుతున్నారని ఆయన ఆరోపించారు. సత్తుపల్లి అశ్వరావుపేట నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న పామాయిల్ రైతులని అడిగితే ఈ పామాయిల్ సాగుపై మంత్రి తుమ్మల కి ఉన్న ప్రత్యేక శ్రద్ధను ఏ రైతైన గంటా పదంగా చెబుతారని ఆలపాటి గారు వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఆలపాటి గారితో పాటు సీనియర్ నాయకులు పైడి వెంకటేశ్వరరావు, అచ్యుతరావు,కాసాని నాగప్రసాద్, ఎర్ర వసంతరాలతో పాటు పామ్ ఆయిల్ రైతులు పాల్గొన్నారు.

# వాగొడ్డు గూడెంలో శ్రీ నాగులమ్మ మహా జాతర పోస్టర్ ఆవిష్కరణ

**మంగపేట ఫిబ్రవరి 26డీడీ 9 వార్త**



మంగపేట మండలం వాగొడ్డు గూడెం గ్రామ పరిధిలో వెలసిన గిరిజన దేవత శ్రీ నాగులమ్మ ఆలయంలో శ్రీ నాగులమ్మ మహా జాతర పోస్టర్‌ను బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. ఆలయ మేనేజింగ్ ట్రస్ట్ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి ఆధ్వర్యంలో వడ్డేలు పూజారులు గిరిజన సంప్రదాయబద్ధంగా పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రధాన పూజారి రామకృష్ణ స్వామిజీ మాట్లాడుతూ, శ్రీ నాగులమ్మ మహా జాతర మార్చి 3 నుంచి 7 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

జాతర కార్యక్రమాల వివరాలు ఇలా ఉన్నాయి:

మార్చి 3: మండే మెలుగు కార్యక్రమం

మార్చి 4: యెర్రెట్టల గుట్ట నుండి సదాలమ్మ గండోర్రె గుట్ట వరకు నాగులమ్మ తల్లి రాక, అనంతరం గోదావరిలో పుణ్య స్నానాలు

మార్చి 5: పాలమాకు ఒర్రె నుండి కంకవనం (వనదేవత) రాజుపేటలో ఎదుర్కోలు, రాత్రి 11:35 గంటలకు శ్రీ నాగులమ్మ తల్లి - పగిడిద్ద రాజుల కళ్యాణం; తెల్లవారుజామున 3:30 గంటలకు లోక కళ్యాణం కోసం అగ్ని గుండంలో నడక

మార్చి 6: అమ్మవారికి మొక్కులు చెల్లింపు

మార్చి 7: అమ్మవారి వనప్రవేశం

ఈ జాతరలో వడ్డేలు సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, మడకం రమేష్, పూజారులు బాడిశ నాగరమేష్, బాడిశ నవీన్, కొమరం ధనలక్ష్మి, సోడి శీను, ఈసం సమ్మక్క, కట్టం సమ్మక్క, కుర్సం వీరమ్మ, లక్ష్మి, సోడి శివనాగేశ్వరి, మడకం సుప్రజ, కుర్సం సౌందర్య, మడకం సంధ్య, చోళం కళ్యాణి, కొర్స సవిత, మడకం నాగమణి, చౌలం శాంత తదితరులు పాల్గొన్నారు.

అలాగే గ్రామస్తులు కుర్సం విష్ణుమూర్తి, చౌలం వెంకటేశ్వర్లు, చౌలం కృష్ణమూర్తి, కొమరం మాధవరావు, బాడిశ శ్రావణ్ కుమార్, కొర్స వెంకటేశ్వర్లు, కారం రాజేష్, ఆలం శీను, గట్టుపల్లి అర్జున్, కొమరం రవికుమార్, చౌలం సాయి బాబు, మడకం రాజేశ్వరరావు, ఇందారపు రమేష్, మునిగల నరేశ్, మునిగల మహేష్, నిట్ట శ్యామ్ తదితరులు హాజరయ్యారు. జాతర సందర్భంగా వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశముందని, భక్తులు గిరిజన సంప్రదాయాలను పాటిస్తూ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆలయ వర్గాలు కోరారు.

## మేడారంలో మంత్రివర్యులు సీతక్కను కలిసిన

# దేవస్థానం ఈఓ అభివృద్ధి ఫైలు సమర్పణ

**మంగపేట, ఫిబ్రవరి 26డీడీ 9 వార్త**
ములుగు జిల్లా, మంగపేట మండలం మల్లూరు గ్రామానికి చెందిన శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధి పనుల పురోగతికి మరో కీలక అడుగు పడింది. మేడారంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దనసరి అనసూయ (సీతక్క) ని దేవస్థానం కార్య నిర్వహణాధికారి మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించిన ప్లాన్స్ అండ్ ఎస్టిమేషన్స్ ఫైలును అందజేశారు. గత మూడు రోజుల క్రితం హైదరాబాద్‌లోని మంత్రివర్యుల నివాసంలో సమావేశమైన సందర్భంగా, ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున సహకారం అందించాలని వినతి పత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన మంత్రివర్యులు, ఆలయ అభివృద్ధికి అవసరమైన ప్లాన్స్ మరియు అంచనాలను సిద్ధం చేయించి సంబంధిత అధికారులతో చర్చించి సమగ్ర ప్రతిపాదన పంపించాలని సూచించారు. మంత్రివర్యుల ఆదేశాల మేరకు సిద్ధం చేసిన అభివృద్ధి ప్రణాళిక ఫైలును మేడారంలో సమర్పించడం జరిగింది. ఈ ప్రణాళికలో దేవస్థానం పరిసరాల అభివృద్ధి, భక్తులకు సౌకర్యాలు, అలాగే మల్లూరు పుష్కర ఘాట్ అభివృద్ధి అంశాలు ప్రాధాన్యంగా పొందాయి. దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రావడం పట్ల గ్రామ ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని ఆశాభావం వ్యక్తమవుతోంది.











# పేదల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి పనులు...!!

- **మేడారంలొ మిగిలినపనులు పూర్తిచేయండి,,,**
- **భక్తులు ఇబ్బందిపడకుండా చర్యలు చేపట్టండి,,**
- **ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ను పూర్తి చేయాలి.,**
- **అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.**
- **గోదావరి పుష్కరాల కు అన్ని ఏర్పాట్లు చేయాలి..,**
- **వేసవిలొ తాగునీటి ఎద్దడి రకుండా జాగ్రత్తలుతీసుకొండి,**
- **రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క.**

**ఏటూరునాగారం క్రైం డి డి 9 వార్త పిబ్రవరి 26**

పేదల అభివృద్ధినె లక్ష్యంగా ముఖ్య మంత్రి పనులు చేస్తున్నారు ఈక్రమం లొనె ఇందిరమ్మ ఇండ్లను పూర్తిచేసి లబ్ధిదారులకు అందించే విధంగా సిద్ధం చేయాలని, జిల్లా లో వివిధ శాఖల లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సూచించారు. గురువారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్సించుకున్నారు సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా లతో కలిసిపరశీలించారు

***మేడారంహరిత హోటల్ లో మాస్టర్ ప్లాన్, పై సమీక్ష,,,!!**

మేడారంలొని హరితహొటల్ లొ మాస్టర్ ప్లాన్ పై అధికారులతొ సమీక్షించారు జంపన్న వాగు అభివృద్ధి పనులు, ఇందిరమ్మ నిర్మాణం, గోదావరి పుష్కరాల నిర్వహణ, వేసవికాలంలో త్రాగునీటి సరఫరా, సెంట్రల్ లైటింగ్, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, పలు అభివృద్ధి పనులపై జిల్లాస్థాయి అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలో వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసి లబ్దిదారులతో గృహ ప్రవేశాలు నిర్వహించాలని అన్నారు. అదే విదంగా పూర్తయిన ఇండ్లకు డబ్బులు చెల్లించాలన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు మేడారంలో మరిన్ని శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని, భక్తులకు ప్రశాంతమైన దర్శనం కల్పించే విధంగా గద్దెల చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని, ఆదివాసి పూజారుల తోసమావేశాలు నిర్వహించి వారి సూచన సలహాలు మేరకు పటిష్టమైన మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని, మేడారం రహదారుల డివైడర్ మధ్య భాగంలో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. అదేవిధంగా జంపన్న వాగులో నిరంతరం నీరు ప్రవహించేలా చూడడం కోసం జంపన్న వాగుపై చెక్ డ్యామ్ ల నిర్మాణం కోసం నిపుణులతో సర్వే నిర్వహించి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**ఈవేసవిలో పనులు పూర్తిచేయండి,,!!**

వేసవికాలంలో పెండింగ్ పనులు పూర్తి చేయడంలో అధికారులు నిమగ్నం కావాలని వాటికి సంబంధిం చిన ప్రతిపాదనలు పలు అంశాలు అన్ని సిద్ధం చేసుకోవాలని ఈ మూడు నెలలు వేసవి కాలంలో త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వనిధులను పకడ్బందీగా ప్రజల అభివృద్ధి కోసం వెచ్చించాలని, ములుగు జిల్లా కీర్తి ప్రతిష్టలను ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభించే విధంగా అభివృద్ధి పరచాలని అన్నారు.

**వచ్చె ఏడాది గోదారి పుస్క రాలకు సిద్దం కావాలి,,!!**

వచ్చే ఏడాది 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని జిల్లాలోని ప్రధానమైన ఈ పుష్కర ఘాట్ ల వద్ద ప్రజల సౌకర్యార్థం పరిసరాల పరిశుభ్రతతో పాటు కనీస సదుపాయాలు భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గోదావరి పుష్కరాలకు ఈ ఘాట్ వద్ద భక్తులు పుణ్య స్నానాలకు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వాహనాల పార్కింగ్, మరుగుదొడ్లు, తాత్కాలిక గదులు, షామియానాలు వంటివి పక్కాగా అందుబాటులో ఉండాలన్నారు. భక్తులకు పూర్తి స్థాయిలో పటిష్ట భద్రత కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పుష్కర ఘాట్ వద్ద మెట్లు, ఘాట్ వంటి వాటికి అవసరమైన మేర మరమ్మతులు చేయించాలని అన్నారు. ఘాట్ వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని, హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని, రహదారికి మరమ్మతులు జరిపించాలని మంత్రి ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం జిల్లాలో నాలుగు పుష్కర ఘాట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు పకడ్బందీ ప్రణాళికలతో ప్రతి ఒక్కరికి త్రాగునీరు అందించే విధంగా చూడాలని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ లో కూలీల సంఖ్య పెరిగే విధంగా చూడాలని ఈ పథకం ద్వారా గ్రామానికి అవసరం అయ్యే పనులను ఎంపిక చేయాలన్నారు.

**కళ్యాణలక్ష్మిచెక్కులపంపిని!!**

అంతకుముందు మంత్రి సీతక్క తాడ్వాయి మండలం మేడారంలోని హరిత హోటల్ లో తాడ్వాయి మండల పరిధిలోని 25 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి / షాది ముభారక్ చెక్కులను దివాకర టి. ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా లతో కలిసి పంపిణీ చేశారు. ఏటూరు నాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్న చిత్ర మిశ్రా ఐఏఎస్ ను రాష్ట్ర ప్రభుత్వం కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా ప్రమోట్ చేస్తూ బదిలీ ఉత్తర్వులు వచ్చిన సందర్భంగా మంత్రి సీతక్క ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఎండోమెంట్ అడిషనల్ కమిషనర్ సునీత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, ఆర్డీఓ వెంకటేష్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# శ్రీ పగిడిద్ద రాజు ఇలవేల్పు జాతర పోస్టర్ ఆవిష్కరణ – మంత్రి సీతక్క పిలుపు

**తాడ్వాయి,ఫిబ్రవరి 26డీడీ 9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం యాపలగడ్డ గ్రామానికి చెందిన అర్రెం వంశస్థుల ఆరాధ్య దైవం శ్రీ పగిడిద్ద రాజు ఇలవేల్పు జాతరకు సంబంధించిన పోస్టర్‌ను రాష్ట్ర మంత్రి సీతక్క గురువారం తాడ్వాయి మండల కేంద్రంలోని మేడారం హరిత హోటల్ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, అర్రెం వంశస్థుల ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన శ్రీ పగిడిద్ద రాజు ఇలవేల్పు జాతరను భక్తులు ఘనంగా, విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. జాతర సంప్రదాయాలు, ఆచారాలు ఆదివాసి సంస్కృతిని ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. జాతర మార్చి 4, 5, 6, 7 తేదీలలో యాపలగడ్డ గ్రామంలో వైభవంగా నిర్వహించబడనుంది.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మేడారం జాతర ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఇర్ప సుకన్య-సునిల్ దొర, సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ అర్రెం లచ్చు పటేల్, సారలమ్మ ప్రధాన పూజారి కాక వెంకటేశ్వర్లు, సమ్మక్క పూజారి సిద్ధబోయిన రానా రమేష్, మేడారం సర్పంచ్ పీరీల భారతి-వెంకన్న, ఆదివాసి తుడం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల యువజన నాయకుడు కోరం నందు తదితరులు పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# జంపన్న వాగుపై వంతెన కోసం సర్పంచ్ వినతి – రైతుల ఇబ్బందులపై మంత్రి సీతక్కకు నివేదన

**ఏటూరునాగారం ఫిబ్రవరి 26డీడీ 9 వార్త**

రాష్ట్ర పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ని ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత మర్యాదపూర్వకంగా కలిశారు. ఏటూరునాగారం గ్రామంలోని ఓడ వాడ వద్ద జంపన్న వాగు పై లో లెవెల్ కాజ్వే (వంతెన) నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. సర్పంచ్ శ్రీలత మాట్లాడుతూ, ఓడ వాడ గ్రామస్తులకు జంపన్న వాగు అవతలే వందలాది ఎకరాల సాగుభూములు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా మిర్చి, పత్తి తోటలు విస్తారంగా ఉన్నప్పటికీ, వాగు దాటడం రైతులకు నిత్య సమస్యగా మారిందన్నారు. వర్షాకాలంలో వాగు పొంగిపొర్లడం వల్ల ఎరువులు, విత్తనాలు తరలించడం కష్టమవుతుందని, పండిన




పంటను సకాలంలో ఇంటికి చేర్చలేక రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలు చవిచూస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రవాణా సౌకర్యం కల్పించడమే కాకుండా, వందలాది రైతు కుటుంబాల జీవనోపాధి మెరుగుపడాలంటే ఈ వంతెన నిర్మాణం అత్యవసరమని సర్పంచ్ కాకులమర్రి శ్రీలత స్పష్టం చేశారు. సర్పంచ్ వినతిపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

### అశ్వారావుపేట నియోజకవర్గం రెండు మండలాల

# అభివృద్ధి ఫలాలు అందించిన ఎమ్మెల్యే జారే....

- **చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సుడిగాలి పర్యటన ,రూ. 4.85 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం**



**అశ్వరావుపేట:ఫిబ్రవరి 26(డిడి 9 వార్త)**

అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవ శ్రీ జారే ఆదినారాయణ గురువారం చంద్రుగొండ మరియు అన్నపురెడ్డిపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. సుమారు 4 కోట్ల 85 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, సంక్షేమ పథకాల పంపిణీ మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు,ఉదయం 8 గంటల నుండి ఎమ్మెల్యే జారే చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు, గుర్రంగూడెం, వెంకటయ తండా, పోకలగూడెం, గానుగపాడు, రావికంపాడు గ్రామాల్లో గ్రావెల్ రోడ్లు, CC రోడ్ల నిర్మాణం, SHG భవనాల ప్రారంభం, మరియు ప్రభుత్వ భవనాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు మరియు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

మధ్యాహ్నం తర్వాత మద్దుకూరు, దామరచర్ల, చంద్రుగొండ, తిప్పనపల్లి, తుంగారం మరియు రేపల్లెవాడ గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు,బూరుగుడేం (యర్రగుంట) గ్రామంలో జరిగిన శ్రీ రామాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు,యర్రగుంట మరియు అన్నపురెడ్డిపల్లి రైతువేదికల వద్ద ఏర్పాటు చేసిన సభల్లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు, అంతరం అన్నపురెడ్డిపల్లిలో జరిగిన బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని, భోగ్ భండార్ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు,ఈ పర్యటనలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.....

# బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలి

**భూపాలపల్లి ఫిబ్రవరి 26 ( డిడి 9 వార్త )**



విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను గురువారం నాడు ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో మధ్యాహ్న భోజన అమలు తీరును సమగ్రంగా పరిశీలించారు. వంటగది పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ విధానం, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పోషకాహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. వంట సిబ్బంది పరిశుభ్రతను పాటించడంతో పాటు, ఆహార పదార్థాలు తాజావిగా ఉండేలా చూడాలని, గడువు ముగిసిన పదార్థాలను వినియోగించొద్దని ఆదేశించారు. భోజనం బావుంది ప్రతి రోజు ఇలానే చేయాలని వంట సిబ్బందిని అభినందించారు.. పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పోషకాహారం అందించడంతో పాటు, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తరచుగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేలా సమతుల ఆహారం అందించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమని, విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని, విద్యార్థులు మంచి అలవాట్లు అలవరచుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం హాస్టల్ పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, భద్రతా పరమైన చర్యలపై దృష్టి సారించాలని, సీసీ కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు, ప్రహరీ గోడ పైభాగంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ జీవరత్నం, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సురక్షిత ప్రయాణం చేయండి... సంతోషంగా జీవించండి

- **అరైవ్-అలైవ్ రోడ్డు భద్రత అవగాహన సదస్సులో ఏసిపి సారంగపాణి**




**బోనకల్,ఫిబ్రవరి 26,(డీడీ9 వార్త):**

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై పొదిలి వెంకన్న ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా ఏసిపి సారంగపాణి హాజరయ్యారు,ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా పోలీస్,రవాణా, ఆరోగ్య శాఖలు సంయుక్తంగా చేపట్టిన ప్రత్యేక ఉద్యమమే "అరైవ్ అలైవ్ - 2026" అని తెలిపారు. జి వ్యాప్తంగా రోడ్డు భద్రతపై వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సీఐ వివరించారు. హెల్మెట్ ,సీట్ బెల్ట్ వినియోగం,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలపై ప్రజలకు క్లుప్తంగా వివరించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ,నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. తమతో పాటు ఇతరుల ప్రాణ భద్రతకు సహకరిస్తూ,క్షేమంగా వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరచడం జరుగుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ మధు ,ఎస్సై పొదిలి వెంకన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,గ్రామ సర్పంచ్లు కర్నాటి రామ కోటేశ్వరరావు,భూక్యా భద్రు నాయక్, బీపీ నాయక్,ఆటో డ్రైవర్లు ,మీడియా ప్రతినిధులు,పోలీస్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# సింగరేణి ఓ సి విస్తరణ కు భూసేకరణ ప్రక్రియ వేగవంతం..

- **నిర్వాసితులు తమవద్ద ఉన్న భూమికి సంబంధించిన అన్ని అసలు పత్రాలతో హాజరు కావాలని ఆదేశం..**



**మణుగూరు. ఫిబ్రవరి 26 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు లోని "సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్" ఆధ్వర్యంలో ఓపెన్ కాస్ట్ (ఓ సి)విస్తరణ పనుల నిమిత్తం తిర్లాపురం గ్రామంలో నిర్వహించిన ఎంజాయ్మెంట్ సర్వే కు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుంది. జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం. మరియు భూసేకరణ అధికారుల ఆదేశాల మేరకు గత 15 రోజులుగా భూములకు సంబంధించిన పత్రాల పరిశీలన జరుగుతోంది.

అయితే సర్వే చేయించుకున్న కొంతమంది వ్యక్తులు తమ భూమి ఉన్న ప్రాంతంలో గానీ,గ్రామంలో గాని అందుబాటులో లేరని అధికారులు గుర్తించారు. ఈ విషయాన్ని గ్రామంలో పలుమార్లు టామ్ టామ్ ద్వారా తెలియజేసినప్పటికీ కొందరు హాజరు కాలేదని సమాచారం. ఈ నేపథ్యంలో సంబంధిత భూ నిర్వాసితులు తమవద్ద ఉన్న భూమికి సంబంధించిన అన్ని అసలు పత్రాలతో ఈ ప్రకటన విడుదల అయిన తేదీ నుండి మూడు రోజుల లోపు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల మధ్య మణుగూరు తహసీల్దార్ కార్యాలయానికి తప్పనిసరిగా హాజరు కావాలని తహసీల్దార్ కార్యాలయం స్పష్టం చేసింది.

హాజరు కాని పరిస్థితుల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోబడతాయని అధికారులు హెచ్చరించారు.

భూ యజమానులు,నిర్వాసితులు ఈ ప్రకటనను గమనించి సమయానికి స్పందించాలని విజ్ఞప్తి చేశారు.





# మండల కేంద్రంలో మరుగుదొడ్ల నిర్మాణానికి శంకు స్థాపన చేసిన ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్

**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 26 ( డి డి 9 వార్త )**

ఎన్నో ఏళ్లుగా మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ప్రయాణికులకు మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి విజ్ఞప్తి చేయడంతో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఆవరణలో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన నిధులతో మరుగుదొడ్ల నిర్మాణానికి మండల అభివృద్ధి అధికారి షేక్ సిలార్ సాహెబ్ శంకు స్థాపన చేశారు ఈ కార్యక్రమంలో ఈజిఎస్ ఏపీవో నరసింహారావు గ్రామపంచాయతీ కార్యదర్శి సుజాత మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేయర్‌గా మహంకాళి స్వామి బాధ్యతలు

- తొలి సంతకం.. తొలి నిర్ణయం.. స్వచ్ఛ రామగుండం
- అన్ని డివిజన్లలో సమగ్ర అభివృద్ధికి హామీ
- చెత్త డబ్బాల కొనుగోలుకు తొలి సంతకం
- నగర పునర్నిర్మాణానికి కార్యాచరణ ప్రారంభం
- ప్రజలకు అందుబాటులో ఉంటానని మేయర్ స్పష్టం
- కొత్త మాస్టర్ ప్లాన్‌తో అభివృద్ధి దిశగా అడుగులు

**డిడి9 వార్త/రామగుండం, ఫిబ్రవరి 26:**



రామగుండం, గురువారం — పాలక పక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అన్ని డివిజన్లలో సమన్వయంతో అభివృద్ధి పనులు చేపడతామని రామగుండం శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ ఛాంబర్‌లో మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన సతీమణి సమేతంగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..., విద్యార్థి నాయకుడిగా, యువజన నాయకుడిగా, కాంగ్రెస్ నాయకుడిగా, కార్పొరేటర్‌గా సుదీర్ఘ అనుభవం కలిగిన దళిత నాయకుడు మహంకాళి స్వామి మేయర్‌గా, కార్మిక-బీసీ నాయకుడు డిప్యూటీ మేయర్‌గా ఎంపికవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ఆశీర్వాదాలు ఉన్నాయని తెలిపారు. రామగుండం నగర పునర్నిర్మాణ లక్ష్యంతో ముందుకు సాగుతామని, త్రాగునీరు-సాగునీరు-మౌలిక వసతులు, 1×800 మెగావాట్ల థర్మల్ ప్రాజెక్ట్ వంటి పరిశ్రమలతో పారిశ్రామిక ప్రగతి వేగంగా సాగుతోందన్నారు. మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ..., “స్వచ్ఛ రామగుండమే మా ప్రధాన లక్ష్యం” అని స్పష్టం చేశారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఇంటింటా ఉచితంగా పంపిణీ చేయడానికి రూ.10 లక్షల అంచనా వ్యయంతో చెత్త డబ్బాల కొనుగోలుకు సంబంధించిన ఫైల్‌పై తొలి సంతకం చేశారు. నగర సానిటేషన్‌లో లోపాలను గుర్తించి ప్రక్షాళన చేస్తామని తెలిపారు. జనగణనలో ఇక్కడ నివసించే ప్రతి ఒక్కరూ రామగుండంగానే నమోదు కావాలని, తద్వారా నిధుల మంజూరు పెరుగుతుందని అన్నారు. 1931 తర్వాత తొలిసారిగా కులగణన జరుగుతున్న నేపథ్యంలో పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. నగరానికి అనుకూలంగా కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించి రాబోయే 20 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా అమలు చేస్తామని, 16వ ఆర్థిక సంఘం నేపథ్యంలో అధిక నిధులు రాబట్టేందుకు డీపీఆర్ సిద్ధం చేసి ప్రభుత్వం సహకారంతో పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం మున్సిపల్ కమిషనర్ జె. అరుణశ్రీ, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, సంఘాల ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మేయర్‌కు అభినందనలు తెలిపారు.

# జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

**మహాదేవపూర్ ఫిబ్రవరి 26**
**( డిడి 9 వార్త )**




సర్ సీ వి రామన్ 'రామన్ ఎఫెక్ట్' ఆవిష్కరణ చేసిన ఫిబ్రవరి 28ని ప్రతీ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం గాజరుపుకోవాలని తద్వారా విద్యార్థులలో సమాజంలో శాస్త్రీయ వైఖరులు పెంపొందించి నూతన ఆవిష్కరణలు చేయడానికి, తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం ప్రతీ పాఠశాలలో సైన్స్ డే లో సైన్స్ ప్రదర్శనలు,సైన్స్ క్విజ్,సెమినార్స్ నిర్వహించాలని కాటారం డివిజన్ లోని సైన్స్(బయాలజీ )ఉపాధ్యాయుల శిక్షణ సమావేశంలో పేర్కొన్నారు. . డివిజన్ లోని బయాలజీ ఉపాధ్యాయులకు ఒకరోజు నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ ట్రైనింగ్ లో పదవ తరగతి విద్యార్థుల ప్రిపరషన్ కోసం యాక్షన్ ప్లాన్, ఉన్నతి సమీక్ష, సైంటిఫిక్ టెంపర్, విత్తనాల సేకరణ,సీడ్ బాల్స్ (విత్తన బంతులు) తయారి, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై రిసోర్స్ పర్సన్స్ బి.ప్రభాకర్ రెడ్డి,సంగోజు సతీష్,కుర్రి శ్రీనివాస్ లు శిక్షణనిచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ విద్యా సంవత్సరంలో ఇదే చివరి కాంప్లెక్స్ ట్రైనింగ్ కావడంతో గడిచిన 8 కాంప్లెక్స్ సమావేశాలలో పలు కీలక అంశాల పట్ల విస్తృత అవగాహన కల్పించిన రిసోర్స్ పర్సన్స్ బి.ప్రభాకర్ రెడ్డి,సంగోజు సతీష్, కుర్రి శ్రీనివాస్ లను బయాలజీ ఉపాధ్యాయులందరు శాలువాలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సమ్మయ్య, తిరుపతి రెడ్డి ,కామిడి సతీష్ రెడ్డి, రవీందర్ దారం వెంకటేశ్వర్లు,దయానంద స్వామి, భాస్కర్, జయరాజు, మేరీ బాయి, సువర్ణ, సంధ్య, జయరాజ్, శ్రీకాంత్, శ్యామ్ కుమార్ శ్రీనివాస్,గోపి నాయక్ రాజు, శివ జ్యోతి, పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

- లింగాల రవికుమార్ గుంతెటి వీరభద్రం

**మణుగూరు. ఫిబ్రవరి 25**
**(డి డి 9వార్త)**



ఖమ్మం వెలుగుమట్ల ప్రాంతంలోని భూదాన్ బోర్డు భూములలో నివాసాలు ఏర్పాటు చేసుకున్న అర్హులైన పేదలను గుర్తించి వారికి ప్రత్యాయంగా ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగాల రవికుమార్ బహుజన నేత గుంతేటి వీరభద్రం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఖమ్మంలోని అంబేద్కర్ భవన్ వివిధ ప్రాంతాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను లింగాల గుంతేటి సందర్శించారు అర్హులైన పేదలందరికీ న్యాయం చేస్తామని రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు ప్రకటించడం అభినందనీయమని త్వరగా పేదలకు ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయాలని లింగాల రవికుమార్ విజ్ఞప్తి చేశారు పేదలను మోసగించి వారి దగ్గర డబ్బులు తీసుకున్న దళారులపై కఠిన చర్యలు తీసుకొని బాధితులకు డబ్బులు ఇప్పించేందుకు పోలీసు శాఖ చర్యలు చేపట్టాలని రవికుమార్ విజ్ఞప్తి చేశారు బాధితులు పోలీసు వారిని ఆశ్రయించి న్యాయం పొందాలని లింగాల రవికుమార్ కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల నరసింహారావు, పాల్గొన్నారు




# మజీద్ఎబిలాల్ కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

- రమజాన్ మాసం ప్రేమ,సహనం,సేవాభావం మరియు సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్న పాయం.

**మణుగూరు. ఫిబ్రవరి 26**
**(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం కూనవరం పంచాయతీలో గల మజీద్ఎబిలాల్ కమిటీ ఆధ్వర్యంలో పవిత్ర రమజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి రమజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రమజాన్ మాసం సహనం, సేవాభావం, దయ, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు ఐక్యంగా జీవించడం సమాజ అభివృద్ధికి అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ఎబిలాల్ కమిటీ సభ్యులు, స్థానిక ముస్లిం పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన పిసిసి కార్యదర్శి పైడిపల్లి కిషోర్

**బోనకల్,ఫిబ్రవరి 26,(డీడీ9 వార్త):**

మండలం ఆల్లపాడు గ్రామంలో గురువారం మంద వినోద్ కుమార్ నాగరాణి ల వివాహా వేడుకకు పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ గురువారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీసీ సెల్ మండల అధ్యక్షుడు కందుల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మూలవాసి ఏజెన్సీ మాదిగ హక్కుల

- **పోరాట సమితి ఆధ్వర్యంలో చైతన్య సధస్సు**
- **ఏజెన్సీ లో ఉన్న మాదిగలకు భూమీ పట్టాలు ఇవ్వాలి**
- **ఈ ఉద్యమానికి అన్ని కుల సంఘాలు సంపూర్ణ మద్దతు తెలపాలి**
- **మా సోదరులు ఆదివాసీ తుడుం దెబ్బ వారు మాకు మద్దతు తెలపాలి**
- **ఆదివాసీ ముద్దుబిడ్డ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకోవాలి**
- **సి పి యు ఎస్ ఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ధైద వెంకన్న**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ఏటూరునాగారం మండలకేంద్రంలో బి ఆర్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఏజెన్సీ మూలవాసి మాదిగ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చైతన్య సధస్సు సభ అధ్యక్షులు కర్నె రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సి పి యు ఎస్ ఐ పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ధైద వెంకన్న* హాజరైన మాట్లాడుతూ... ఈ తెలంగాణలోని ఏజెన్సీలో ఉండబడినటువంటి మాదిగలకు వివక్ష దారుణంగా ఉందని, అన్ని రంగాలలో వెనుకబడి ద్వితీయ శ్రేణి పౌరులుగా బ్రతుకుతున్నారని,తాత ముత్తాతతాల నుండి తర తరాలుగా ఆదివాసీ గూడెలకు దగ్గరగా ఉంటూ, ఆదివాసీలకు, వారి పెళ్లిళ్లకు, ఫంక్షన్లకు, వారి ఇంటి ఇలావేల్పులకు, పండుగలకు, చావులకు డప్పులుకొడుతు, వారి పోడు వ్యవసాయానికి చెప్పులు, వ్యవసాయ పరికరాలు ఇస్తూ, వారిపై ఆశ్రీతా కుల వృత్తి పై బ్రతికితే ఇప్పుడూ కులవృత్తి పోయి ఉపాధి కోల్పోవడం జరిగింది. ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇవ్వడం లేదు. ఇనాం భూములు, అసైన్ భూములు



అన్యాక్రాంతం అయ్యాయి. ఐ టి డి ఏ 5% వాటా అమలుకవడం లేదు. ఈ సమస్యలపై ఏజెన్సీ మూలవాసులైన మాదిగలు ఐక్యంగా పోరాటం చేయాలనీ తెలియజేశారు. ఏజెన్సీ మూలవాసి మాదిగలకు ప్రభుత్వ పాలకులు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ ఏజెన్సీ ములవాసి మాదిగ హక్కుల పోరాట సమితి, రూపకర్త రామయ్య మాట్లాడుతూ ఏజెన్సీ మాదిగలు, భూమి, విద్య, ఉపాధి, రంగాలలో అణచివెతకు, అన్యాయానికి గురి అవుతున్నారని వీరి హక్కుల సాధనకోసం, రాజ్యాంగ బద్ధంగా, ప్రజాస్వామ్య యుతంగా పోరాటం చేసి, హక్కులు సాధించుకోవాలని దీనికి ఆదివాసీలతో పాటు అన్ని వర్గాల ప్రజాస్వామిక వాదులు అండగా ఉండాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా చంటి భద్రయ్య, కార్యనిర్వహణాధికారి తిప్పనపల్లి ఎల్ల స్వామి, ఏం పెల్లి వీరస్వామి, ముంజల బిక్షపతి గౌడ్, పావురాల బిక్షపతి ,బుర్ర ఉపేందర్, దేవా నాయక్, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు తాటి నీలాద్రి సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు సాంబయ్య,ఏ డి ఎస్ ఎస్ అధ్యక్షులు తిప్పనపల్లి సుదర్శన్, పరికి శ్రీనివాస్, ఎంజీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాసంపల్లి సాంబశివరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఏం పెల్లి శంకర్ , పరికి ప్రసాద్ వేణు చిలువేరు అన్నమయ్య, పురుషోత్తం నారాయణ గారు, పుల్లూరు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.




# హైడ్రా కమిషనర్ రంగనాథ్ సార్ మీరైనా పట్టించుకోండి

- **బుద్వేల్ గ్రీన్ సిటీ బఫర్ జోన్ ప్రాంతంలో భారీ బిల్డింగ్ నిర్మాణం**
- **పత్రికలో పలు మార్లు కథనాలు వచ్చినా స్పందించని అధికారులు**
- **చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్య ధోరణిలో**
- **ఫిరంగి నాలను పరిరక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నగ్రామస్తులు**

**రాజేంద్రనగర్ ఫిబ్రవరి 26 డిడి 9వార్త**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ గ్రీన్ సిటీ బఫర్ జోన్ ప్రాంతాన్ని దర్జాగా కబ్జా చేసి ప్లాట్లుగా మార్చి ఏదేచ్ఛగా భారీ భవన నిర్మాణం జరుపుతున్నా కళ్ళప్పగించి చూస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.భారీ భవన నిర్మాణం జరుగుతున్న ప్రాంతం ముమ్మాటికి బఫర్ జోన్ అని కరాఖండిగా చెపుతున్నా పట్టి పట్టనట్టుగా వ్యవహారిస్తున్నారని అక్కడి ప్రజలు వాపోతున్నారు.వివరాల్లోకి వెళితే.. కిస్మత్పూర్ మూసి నుండి అనుసంధానంగా ఉండే చారిత్రాత్మకమైన ఫిరంగి నాలా, ఇప్పుడు అధికారుల ధనదాహానికి నామరూపాలు లేకుండా పోయింది. కిస్మత్ పూర్, బుద్వేల్ కోమటి భావి,శ్రీకృష్ణ దేవాలయం,భగవత్ గూడా,డైరీఫామ్ మీదుగా నాలాలో నీరు పారుతూ మీరాలం ట్యాంక్ లో కలిసేది. వందల సంవత్సరాల క్రితమే సాగు త్రాగు నీరంధించిన ఘనత ఈ ఫిరంగి నాలాకు ఉందని గ్రామ పెద్దలు చెపుతున్నారు.అయితే ఓ రియల్టర్ నోట్ల కట్టల ముందు ఆ నాలా పూర్తిగా కనుమరుగై పోయిందని కూడా అంటున్నారు. నిబంధనలకు మంగళం చేప్పి అధికారులను ప్రసన్నం చేసుకుని తాజాగా భారీ భవన నిర్మాణం జరుగుతుందని'ఈ అక్రమ భవనాన్ని తక్షణమే నిలిపివేసి బాద్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని పలు మార్లు ఫిర్యాధులు చేసిన పట్టి పట్టనట్టుగా వ్యాహరిస్తున్నారని స్థానిక నివాసితులు ఆరోపిస్తున్నారు. పైగా పలు మారు పత్రికల్లో వార్తలు ప్రచురితం అయిన అధికారుల్లో ఎలాంటి చలనం లేదంటున్నారు.అసలు ఎవరి ఆశీస్సులతో ఈ నిర్మాణం సాగుతోందని ప్రశ్నిస్తున్నారు. చిన్న ఇళ్లకు నోటీసులు ఇచ్చే అధికారులు, ఇక్కడ జరుగుతున్న భారీ నిర్మాణాన్ని ఎందుకు ఆపడం లేదని.? చట్టం బలహీనుల కోసమేనా



.?బడాబాబులకు వర్తించదా అని అంటున్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సార్ మీరైనా దృష్టి సారించి బఫర్ జోన్ ప్రాంతంలో నిర్మిస్తున్న భారీ భవనాని సీజ్ చేసి బఫర్ జోన్ను రక్షించండని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన డిఎస్పీ రవీందర్ రెడ్డి..

**మణుగూరు. ఫిబ్రవరి 26 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్ బోర్డు పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు మణుగూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో కట్టు దిట్టమైన చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా గురువారం నాడు మణుగూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని డీఎస్పీ రవీందర్ రెడ్డి, సి ఐ నాగబాబు లు సందర్శించి పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో భద్రత ఏర్పాట్లు, సి సి కెమెరాల పనితీరు, అలాగే విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకోవడం జరిగింది.

# జనగామ జిల్లా నూతన కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝా

**జనగామ ఫిబ్రవరి26(డిడి9) వార్త**

జనగామ జిల్లా కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝా బాధ్యతల స్వీకరణ జనగామ జిల్లా కలెక్టర్గా విధులు నిర్వహిస్తున్న రిజ్వాన్ బాషా షేక్ బదిలీ అయ్యారు.

ఆయన స్థానంలో జీహెచ్ఎంసీ, కుత్బుల్లాపూర్, జోనల్ కమిషనర్ (2014 కేడర్ ఐఏఎస్ అధికారి) సందీప్ కుమార్ ఝా నూతన కలెక్టర్గా నియమితులయ్యారు.



జనగామ జిల్లా కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝా గురువారం మధ్యాహ్నం బాధ్యతలను స్వీకరించారు



# మండల కాంగ్రెస్ నాయకుడు కుమారుడు పెళ్లిలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ....

**అశ్వరావుపేట:ఫిబ్రవరి 26(డిడి 9 వార్త)**

దమ్మపేట మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నారపు. నాగేంద్రరావు (బెంజి) గారి కుమారుని వివాహంలో పాల్గొన్న వధూవరులను దీవించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఈ కార్యక్రమంలో వైజాగ్ నుండి వచ్చిన పాస్టర్ అన్నారపు మత్తన్య గారు ఎమ్మెల్యే ఆదినారాయణ గారికి నియోజకవర్గం అభివృద్ధి చెందాలని, ప్రజలు యోగక్షేమాలు పాడిపంటలతోఅభివృద్ధి చెందే దిశగా ఎమ్మెల్యే గారు పనిచేయాలని మన స్ఫూర్తిగా దైవజ్ఞులు పాస్టర్ మతన్య ఎమ్మెల్యే ఆదినారాయణ ఆశీర్వదించి దేవునికి ప్రార్థించినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఖమ్మం పట్టణంలో పదివేల మంది కి పేదలకు గూడు సమకూర్చటానికి నిరాహార దీక్ష చేసిన ఘనత తుమ్మల నాగేశ్వరరావు కి మాత్రమే సొంతం....

- **సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేదవారికి కూడు గుడ్డ సమకూర్చాలీ అన్న మహోన్నత మైన ఆశయ సాధన కోసం పనిచేసిన నాయకుడు మన తుమ్మల ...**
- **నారాయణపురం సొసైటీ మాజీ చైర్మన్, డిసిసిబి మాజీ డైరెక్టర్ నిర్మల. పుల్లారావు.....**



**అశ్వరావుపేట:ఫిబ్రవరి 26(డిడి9 వార్త)**

పేదవాళ్లకు ఇళ్ల పట్టాలు కావాలని నిరాహార దీక్ష చేసిన నాయకుడు పేదల పొట్ట కొడతాడా పేద ప్రజలను నిరాశ్రయులను చేయడం తుమ్మల గారి ఉద్దేశం ఎంత మాత్రం కాదు!

పేద ప్రజల కోసం ప్రభుత్వ పరిరక్షణలో ఉండవలసిన ప్రభుత్వ భూమిని కొందరు రియల్ ఎస్టేట్ పేరుతో ఆక్రమించి ఇతరులకి అమ్మిన సందర్భంలో వాటిని ఖాళీ చేయించడం ప్రభుత్వ బాధ్యత నేను పేదవాడిని నన్ను ఎందుకు ఖాళీ చేయిస్తున్నారు అని అడిగే హక్కు పేదవాడికి ఉంది కానీ ఆ భూమిని కొనుక్కునేటప్పుడు గానీ ఆక్రమించినప్పుడు గాని ఆ భూమి సంక్రమించిన స్వభావం ఎటువంటిదో తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

భూదాన్ భూమి లబ్ధిదారులకు కేటాయించినదైతే □ అది ఇతరులకు విక్రయించడం చట్టబద్ధం కాదు రిజిస్ట్రేషన్ జరిగినంత మాత్రాన ఆ హక్కు చెల్లుబాటు కాదు, భూదాన్ చట్టాన్ని అతిక్రమిస్తే రద్దు అవుతుంది ప్రభుత్వం భూదాన్ భూమిని తిరిగి స్వాధీనం చేసుకునే అధికారం కలిగి ఉంటుంది అన్యాయం తిష్ట వేసిన చోట ఆక్రమణలు రాజ్యమేలుతున్నప్పుడు, కబ్జాలు సర్వసాధారణమైన పరిస్థితుల్లో చట్టం తన పని తాను చేసుకునేలా చేయడం పరిపాలనా పరమైన సౌలభ్యం కోసం ఖమ్మం జిల్లాలో 31 ఎకరాల భూదాన్‌కు చెందిన ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకోవడం అదే నిజాయితీ కి నిదర్శనం.

భూదాన్ భూములు సాధారణ ఆస్తులు కావు.

## జనగాం కలెక్టర్ రిజ్వాన్ పాషా బదిలీ ఆపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు విజ్ఞప్తి చేసిన. బిర్రు ఇస్తారీ

**జనగామ ఫిబ్రవరి 26 ( డిడి9)**

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నమస్కారం జనగాం కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తిరిగి జనగాం జిల్లాకే బదిలీ చేయాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాం జనగాం జిల్లా అభివృద్ధి నాలుగు నేషనల్ అవార్డులు తీసుకొచ్చారు రైతులతో చేనేత కార్మికులతో యువతతో నిరుపేద కార్మికులతో అందరితోని కలుపుకొని జనగాం జిల్లాను ముందుండి నడిపిచారు ఇటువంటి కలెక్టర్ బదిలీ చేయడం మాకు చాలా బాధకారంగా ఉంది జనగాం జిల్లా కి తిరిగి ఆ కలెక్టర్ రిజ్వాన్ పాషా సహకారంతో అడ్వాంటే టెక్నాలజీ సెంటర్ ఏటీసీ. జనగాం మంజూరైనది జనగాం జిల్లాకు కేంద్రీయ విద్యాలయం ప్రభుత్వానికి ప్రపోజల్ పంపించారు నవోదయ విద్యాలయం తనవంతు సహకారం అందించుతున్నారు ఇంక చేనేత కార్మికులకు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినారు ఇంత మంచి ఆఫీసర్ బదిలీ కావడంతో జిల్లాలోని రైతులు యువత మహిళలు శోకసముద్రంలో లోనవుతున్నారు ఆయన సేవలు మరువలేని జిల్లాకు నేషనల్ అవార్డులు తీసుకొచ్చినారు తిరిగి జనగాం జిల్లాకే రిజ్వాన్ బాషాను నియమించాలని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను

బిర్రు ఇస్తారీ నాగరత్న సేవా సంఘం అధ్యక్షుడు జనగాం



## జనగామ జిల్లా కేంద్రంలో జ్యూట్ బ్యాగ్
# తయారీపై 30 రోజుల శిక్షణ కార్యక్రమం సర్టిఫికేట్ల పంపిణీ

**జనగామ ఫిబ్రవరి26(డిడి9) వార్త**

జనగామ జిల్లా కేంద్రంలో సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో MSME DFO ఆధ్వర్యంలో 30 రోజుల పాటు జ్యూట్ బ్యాగ్ తయారీపై ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అభ్యర్థులకు శిక్షణ పూర్తి చేసిన అనంతరం సర్టిఫికేట్లను ఘనంగా పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దశరథ్ (AD, MSME DFO), మూర్తి (లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్), హర్షవర్ధన్ (PD, MEPMA), EDC మేనేజర్ సతీష్ , జ్యూట్ బ్యాగ్ NGO ప్రతినిధి వరలక్ష్మీ మరియు ట్రైనర్ వసంత హాజరయ్యారు.




ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పర్యావరణానికి హితమైన జ్యూట్ బ్యాగ్ తయారీపై ఇలాంటి నైపుణ్య శిక్షణలు యువత మరియు మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను పెంచుతాయని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంలో జ్యూట్ ఉత్పత్తుల పాత్ర ఎంతో కీలకమని, భవిష్యత్తులో జ్యూట్ ఆధారిత ఉత్పత్తులకు మంచి మార్కెట్ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

శిక్షణ కాలంలో పాల్గొన్న అభ్యర్థులకు జ్యూట్ బ్యాగ్ తయారీకి సంబంధించిన ప్రాథమిక మరియు ప్రాయోగిక నైపుణ్యాలు, ముడి పదార్థాల ఎంపిక, డిజైన్, కుట్టు పద్ధతులు, నాణ్యత ప్రమాణాలు మరియు మార్కెటింగ్ అంశాలపై సమగ్రంగా శిక్షణ అందించబడింది. శిక్షణ పొందిన అభ్యర్థులు స్వయం ఉపాధి ప్రారంభించడానికి అవసరమైన అవగాహన మరియు నైపుణ్యాలను సంపాదించినట్లు అధికారులు తెలిపారు.

కార్యక్రమం ముగింపులో శిక్షణను విజయవంతంగా పూర్తిచేసుకున్న శిక్షణార్థులకు సర్టిఫికేట్లు అందజేయడంతో పాటు, భవిష్యత్తులో స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం జనగామ జిల్లాలో నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాల పెంపుకు దోహదపడేలా విజయవంతంగా నిర్వహించబడింది.

# 8 మంది నిందితులపై హత్యా కేసు పెట్టాలని ప్రజాసంఘాల డిమాండ్

**జనగామ ఫిబ్రవరి 26 (డిడి 9 వార్త ) బ్యూరో**

తుకారాం రెడ్డిని సర్పంచ్ పదవి నుంచి తొలగించాలి బాధితులకు కోటి రూపాయలు, ఇల్లు , ఉద్యోగం కల్పించాలి హైదరాబాద్ రవీంద్రభారతిలో బహుజన ప్రజా శక్తి కన్వీనర్ నల్ల లక్ష్మణ్ అధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకులు కొంకటి లక్ష్మణ్ , తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్ , బహుజన ప్రజా శక్తి చాంద్రాయణ గుట్ట ఇంచార్జి పైస నర్సింగరావు, హైదరాబాద్ జిల్లా ఇంచార్జి ఎరుపుల విష్ణు కుమార్ హాజరయ్యారు. బహుజన ప్రజా శక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు రోడ్లపైకి వచ్చి నల్ల జెండాలతో ధర్నాలు, నిరసనలు, కొవ్వొత్తుల ర్యాలీలు,చేపట్టాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం వెంటనే స్పందించాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి సిద్ధంకై ప్రజాసంఘాలు ఐక్యమై ఉద్యమానికి మద్దతు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నామని వారన్నారు.



దోషులపై అత్యా కేసు పెట్టాలని కేసుని తప్పుదారి పట్టిస్తున్న పోలీసులు డిఎస్పి, సిఐ,ఎస్ఐ, ని తొలగించాలని ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలి. బాధిత కుటుంబానికి కోటి రూపాయలు ఆర్థిక సహకారం ఒక ఇల్లు, ఉద్యోగం కల్పించాలి.

విలేకరుల సమావేశంలో వారన్నారు.

## ఇందిరమ్మ గృహా ప్రవేశ వేడుకలో
# పాల్గొన్న సర్పంచ్ రామ కోటేశ్వరరావు

**బోనకల్,ఫిబ్రవరి 26,(డిడి9 వార్త):**

మండల పరిధిలోని రాయన్నపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు పరసగాని గోపి స్నేహ దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది.ఈ నూతన గృహప్రవేశ వేడుకకు మధిర నియోజకవర్గ ఆత్మకమిటీ చై ర్మన్,రాయన్నపేట సర్పంచ్ కర్నాటి రామకోటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా కర్నాటి రామకోటేశ్వరరావు మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో మధిర శాసనసభ్యులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేరుతుందని అన్నారు.గత పది ఏళ్లుగా ఇల్లు లేకుండా ఇబ్బంది పడినవారు సొంత ఇంటి నిర్మాణం పూర్తిచేసుకుని గృహ ప్రవేశంచేసు కోవడం సంతోషదాయకమన్నారు,

మిగలినవారు కూడా ఇందిరమ్మ గృహాలను త్వరగా నిర్మించుకొని గృహ ప్రవేశాలు త్వరగా చేసుకోవాలని లబ్దిదారులకు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో రాయన్నపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పరుచూరి సునీల్ బాబు,బోనకల్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్,

రాయన్నపేట ఉపసర్పంచ్ యంగల వెంకటేశ్వర్లు రాయన్నపేట మాజీ ఉపసర్పంచ్ కొంగర పూర్ణచంద్రరావు,బోనకల్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు చావా నాగేశ్వరరావు,ఎనిమిదవ వార్డ్ మెంబర్ గుమ్మిడి నాగేశ్వరరావు,మరీదు రామారావు అజయ్ బాబు ఇందిరమ్మ గృహా లబ్దిదారులు పాల్గొన్నారు.



# కొడిశాలలో ఘనంగా బాలకుమారస్వామి జాతర

- మూడు రోజుల పాటు జిల్లాస్థాయి వాలీబాల్ క్రీడోత్సవాలు
- గ్రామాల మధ్య క్రీడాస్ఫూర్తి – యువతలో ఉత్సాహం
- ముఖ్య అతిథిగా మంత్రి దానసరి అనసూయ (సీతక్క) పాల్గొన్నారు
- విజేత జట్లకు ప్రైజ్ మనీ, ట్రోఫీల ప్రదానం
- ఆటలతో పాటు బంధుత్వాలు పెరగాలని సీతక్క సూచన
- స్థానిక సర్పంచ్ మొగుపల్లి రవీందర్ అధ్యక్షతన కార్యక్రమం
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న యువత, గ్రామస్తులు
- జాతరలో ఆధ్యాత్మికత – క్రీడల్లో పోటీ ఉత్సాహం

**ఏటూరునాగారం క్రైమ్,ఫిబ్రవరి 26,(డిడి9 వార్త):** ములుగు జిల్లాలోని కొడిశాల గ్రామంలో బాలకుమారస్వామి జాతరను మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించారు. జాతర సందర్భంగా యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు జిల్లాస్థాయి వాలీబాల్ క్రీడోత్సవాలు నిర్వహించడం జరిగింది.

క్రీడోత్సవాల చివరి రోజు బుధవారం నాడు దానసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథిగా హాజరై విజేత జట్లకు ప్రైజ్ మనీ మరియు ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్రీడలు కేవలం పోటీ కోసమే కాకుండా గ్రామాల మధ్య బంధుత్వాలు, స్నేహసంబంధాలు పెంపొందించడానికి వేదిక కావాలని అన్నారు.





**విజేతలు – బహుమతులు**

- మొదటి బహుమతి: కొత్తగూడెం - రంగాపూర్ జట్టు -₹15,016
దాతలు: మొగిలిపల్లి కృష్ణయ్య, నర్సమ్మ, నారాయణ, రంగారావు, సంపూర్ణ, మంకిడి స్వరూప, రఘుపతి
- రెండో బహుమతి: చింతకుంట జట్టు -₹12,016
దాతలు: సాయి తరుణ్ జ్ఞాపకార్థం మొగుపల్లి శ్రీలత, సమ్మయ్య, ఆదిలక్ష్మి, లక్ష్మయ్య
- మూడో బహుమతి: ముళ్ళేకట్ట రాంపూర్ -₹8,016
దాతలు: పిడబోయిన సాయితేజ, శుషాంత్
- నాల్గవ బహుమతి: కొడిశాల -₹5,016 తలపతులు: కొట్టెం వారు

క్రీడాకారులకు డ్రెస్‌లను మొగుపల్లి జయ, దేవదాస్ (హాచ్చి ), యాప హనుమంత్, అమృత, యాప చంటి (పిసి ), పగడాల శ్రీకాంత్ (ఫోటో స్టూడియో - పసర), మువ్వ భాను (వార్డ్ మెంబర్ - పసర) అందించారు.

**కార్యక్రమంలో పాల్గొన్నవారు**

స్థానిక సర్పంచ్ మొగుపల్లి రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ చైర్‌పర్స న్ రేగా కళ్యాణి, శ్రీనివాస్ రెడ్డి, ఇర్ప సునీల్ దొర, డీఎస్పీ కిషోర్ కుమార్, సీఐ దయాకర్, ఎస్సైలు కమలాకర్, తాజుద్దీన్, మధుకర్ పాల్గొన్నారు. క్రీడల నిర్వహణలో మొగిలిపల్లి సురేష్ మరియు యువజన సభ్యులు, గ్రామ పెద్దలు సహకరించారు. జాతర సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణంతో పాటు క్రీడా ఉత్సాహం నెలకొని, యువత భారీగా పాల్గొనడం విశేషం.





# సమ్మక్క జాతరకు చిన్నారుల టీషర్టుల బహూకరణ

**గోవిందరావుపేట, ఫిబ్రవరి 26 ( డి డి 9 వార్త )**

మండల పరిధిలోని రాఘవపట్నం గ్రామంలో నిర్వహిస్తున్న సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా చిన్నారులు ముందుకొచ్చి తమ వంతు సహకారం అందించారు. ఈ నెల 25 నుండి 27 వరకు వైభవంగా జరుగుతున్న జాతరలో సేవలు అందిస్తున్న వాలంటీర్లకు సర్పంచ్ కోరం రామోహన్ కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా 50 టీషర్టులను బహూకరించారు.

సర్పంచ్ కోరం రామోహన్ పిల్లలు కోరం శాన్విక, కోరం జోష్నికలు గురువారం గ్రామ పెద్దల సమక్షంలో వాలంటీర్లకు టీషర్టులను అందజేశారు. జాతర నిర్వహణలో వాలంటీర్ల సేవలు కీలకమని, భక్తులకు మార్గనిర్దేశం చేయడంలో, క్రమశిక్షణ పాటింపజేయడంలో వారి పాత్ర అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ రామోహన్ మాట్లాడుతూ, జాతర రోజుల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. గ్రామస్థులు, యువత, వాలంటీర్లు సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

గ్రామంలో భక్తి వాతావరణం నెలకొనగా, చిన్నారుల ఈ సేవా భావం గ్రామస్థుల ప్రశంసలు అందుకుంది.



## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్‌గా అంకిత్ ఐఏఎస్ పదవీ బాధ్యతలు స్వీకరణ

**మణుగూరు. ఫిబ్రవరి 26 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా అంకిత్, ఐఏఎస్ గురువారం సాయంత్రం 06:19 గంటలకు ఐడీఓసి కార్యాలయంలోని తన ఛాంబర్‌లో తొలి సంతకం చేసి అధికారికంగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సిఎండి జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ మరియు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. వేణుగోపాల్ నూతన కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది హాజరై నూతన కలెక్టర్‌కు అభినందనలు తెలియజేశారు.



అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అధికారుల పరిచయ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జితేష్ వి. పాటిల్ జిల్లా అధికారులను నూతన కలెక్టర్‌కు పరిచయం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్, ఐఏఎస్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా కలెక్టర్‌గా పని చేసే అవకాశం లభించడం తనకు గౌరవంగా మరియు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, లక్ష్యాల మేరకు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకత, ప్రజాహితం ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ వేగవంతమైన సేవలందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు .జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పడం వంటి అంశాల్లో సమగ్రంగా ముందుకు సాగాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్‌కు భద్రాచలం పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో జరిగింది.

జిల్లాకు తొలిసారిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్, ఐఏఎస్‌ను ఇల్లందు క్రాస్ రోడ్‌లో గల సింగరేణి గెస్ట్ హౌస్ వద్ద కొత్తగూడెం ఆర్డీవో మధు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఐడీఓసి కార్యాలయానికి చేరుకుని అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు..





# పాలకుర్తి విద్యా చరిత్రలో సరికొత్త అధ్యాయం ఒకేసారి 50 కంప్యూటర్ల వితరణ-ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సహకారం

- **పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఎంపీ కడియం కావ్య**



**పాలకుర్తి ఫిబ్రవరి 26(డిడి 9 వార్త)**

పాలకుర్తి మండల విద్యావ్యవస్థలో నేడు ఒక స్వర్ణ అక్షర లిఖిత ఘట్టం ఆవిష్కృతమైంది. మాతృభూమిపై మమకారంతో, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల రేపటి ఉజ్వల భవిష్యత్తు కోసం ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రాపాక స్వాతి, CSR కోఆర్డినేటర్ నాగరాజు దంపతులు తమ ఉదారతను చాటుకున్నారు వారి సౌజన్యంతో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 50 కంప్యూటర్లను విరాళంగా అందజేసి, అందరికీ ఆదర్శంగా నిలిచారు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవనీయులు ఎమ్మెల్యే శ్రీమతి మామిండ్ల యశస్విని రెడ్డి , ఎంపీ శ్రీమతి కడియం కావ్య మరియు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు శ్రీమతి జాన్సీ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని పాఠశాలకు విద్యార్థులకు కంప్యూటర్లను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంపీ మాట్లాడుతూ చదువుల తల్లి రుణం తీర్చుకోవడం అభినందనీయం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని, నేడు అంతర్జాతీయ స్థాయి సంస్థల్లో అత్యున్నత పదవుల్లో ఉన్న వ్యక్తులు, తిరిగి తమ చదువుల తల్లి రుణం తీర్చుకోవడం ఎంతో గర్వకారణం నేటి డిజిటల్ యుగంలో ఈ 50 కంప్యూటర్లు మన మండల విద్యార్థులను ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దుతాయి అని కొనియాడారు ఒకేసారి మండలంలోని అన్ని పాఠశాలలకు ఇంత పెద్ద ఎత్తున కంప్యూటర్లు అందడంపై విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. విద్యా వికాసానికి తోడ్పడిన రాపాక స్వాతినాగరాజు దంపతుల సేవా దృక్పథాన్ని కొనియాడుతూ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న మండల విద్యా శాఖ అధికారి పోతుగంటి నరసయ్య ప్రా

# మొక్కజొన్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**బోనకల్,ఫిబ్రవరి 26,(డీడీ9 వార్త):**

ఇటీవల కురిసిన భారీ వర్షం,గాలి దుమారం వలన మండలంలో వివిధ గ్రామాలలో మొక్కజొన్న పంట నష్టం వాటిల్లింది,నష్ట పోయిన మొక్కజొన్న పంటలను గురువారం సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మండల సిపిఎం నాయకులతో కలిసి వివిధ గ్రామాలలో నష్టపోయిన మొక్కజొన్న పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ రైతులు మొక్కజొన్న పంటకు ఎకరానికి 50,000 పెట్టుబడి పెట్టి, ఆరుగాలం కష్టపడి పంట చేతికి వచ్చే సమయానికి ప్రకృతి విలయతాండం వలన తీవ్రంగా నష్టపోయారని, నష్టం జరిగి నాలుగు రోజులు అవుతున్న వ్యవసాయ శాఖ అధికారులు నష్టపోయిన పంటలను పరిశీలించలేదనీ, పరిహారం చెల్లించుటలో గాని ఇంతవరకు స్పందించకపోవడం ప్రభుత్వాలకు రైతులు మీద ఎంత ప్రేమ ఉన్నదో అర్థమవుతుందన్నారు,ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత అధికారులను మొక్కజొన్న పంట నష్టం అంచనా వేసి ఎకరానికి 50వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు ,అలాగే తేమశాతం అనే నిబంధనను పూర్తిగా ఎత్తివేసి మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో నష్టపోయిన మొక్కజొన్న రైతులందరినీ ఏకం చేసి ప్రత్యక్ష ఆందోళనకు దిగవలసి వస్తుందని హెచ్చరించారు. మొక్కజొన్న పంటలను పరిశీలించిన వారిలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు,రైతు సంఘం నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, కొమ్మినేని నాగేశ్వరరావు, కిలారు సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బంధం శ్రీనివాసరావు,సిఐటియు నాయకులు గుగులోతు నరేష్,కొంగర భూషయ్య,అఫ్జల్,బండి నాగేశ్వరరావు, బండి పుల్లయ్య,ఆళ్లపాడు సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు ,గద్దల వేంకటేశ్వర్లు,టిఆర్ఎస్ పార్టీ నాయకులు రావినూతల,ఆళ్లపాడు పంట నష్టపోయిన రైతులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల్లో సర్పంచుల కీలక పాత్ర

- **కొత్తగా ఎన్నికైన సర్పంచులకు దిశానిర్దేశం**
- **అధికారులతో సమన్వయం అవసరం – మంత్రి సీతక్క**
- **గ్రామ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి**
- **శుభ్రత, తాగునీరు, విద్యుత్ పై ప్రత్యేక చర్యలు**
- **గ్రామ ఆదాయ వనరుల పెంపు లక్ష్యం**
- **శిక్షణ పొందిన సర్పంచులకు సర్టిఫికెట్లు పంపిణీ**
- **తాడ్వాయి లో ముగిసిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం**

**ఏటూరునాగారం క్రైమ్, ఫిబ్రవరి 26, (డిడి9 వార్త)**

నూతనంగా ఎన్నికైన ఏటూరునాగారం, తాడ్వాయి, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండలాల సర్పంచులకు దిశానిర్దేశం చేశారు. తాడ్వాయి మార్కెట్ కమిటీ హాలులో మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి.

ముగింపు సమావేశానికి మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, గ్రామాల్లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.





గ్రామాల్లో ప్రతిరోజూ శుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తూ తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ ఆదాయ వనరులను పెంచే పనులపై దృష్టి పెట్టి ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని నూతన సర్పంచులకు సూచించారు.

ప్రణాళికాబద్ధంగా కష్టపడి పనిచేస్తేనే ఐదేళ్లలో గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి పేర్కొన్నారు. శిక్షణ పొందిన సర్పంచులకు సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, డీపీఓ అధికారులు, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఇర్ప సుకన్య తదితరులు పాల్గొన్నారు.